# 20న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండలో వార్డుల వారీగా కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు



నల్లగొండ : లక్ష్మీ గార్డెన్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పక్కన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, నవంబర్ 18 : ఈ నెల 20న నల్లగొండలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి నల్లగొండలో 1 నుంచి 48 వార్డులకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్ష్మి గార్డెన్స్, బీఆర్ఎస్ కార్యాలయం, ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్, ఎస్ఆర్ గార్డెన్స్, కోటి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వార్డుల వారీగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ నల్లగొండకు రానున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రతి వార్డులో పర్యటించి పెద్ద ఎత్తున జనసమీకరణ చేయాలని అన్నారు. ఎన్నో ఎండ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న నల్లగొండను సీఎం కేసీఆర్ సహకారంతో భూపాల్ రెడ్డి ఈ ఐదేండ్లలో చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి సభకు తీసుకోని రావాలన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనబడుతుందని నల్లగొండ పునర్నిర్మాణం కోసం ప్రజలంతా ఆలోచన చేసి ఇదే అభివృద్ధి కొనసాగించేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన రెండేళ్లలోనే నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రూ.1,400 కోట్ల అభివృద్ధి పనుల్లో కొన్నింటిని ప్రారంభం చేసుకోగా మరో రూ.750 కోట్ల అభివృద్ధిలు జరుగుతున్నాయని, వాటిని పూర్తి చేయడంతోపాటు మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ నల్లగొండకు వస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రతి వార్డుల్లో నల్లగొండలో జరిగిన అభివృద్ధిని చెప్పి సీఎం సభకు తీసుకోని రావాలని కోరారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి ఐటీ హబ్, మెడికల్ కళాశాల, బత్తాయి మార్కెట్ తెస్తానని మోసం చేసి మళ్లీ మాయ మాటలు చెబుతున్న కోమటిరెడ్డి నిజ స్వరూపం ప్రజలకు వివరించాలన్నారు. కార్యకర్తలకు హిత బోధ చేశారు. డబ్బులతో ఓట్లను కోని గెలిచేందుకు ప్రయత్నం చేస్తున్నందున మరోసారి నల్లగొండలో కోమటిరెడ్డి గెలిస్తే పదవి అడ్డం పెట్టుకుని ఖాళీ జాగాలు లేకుండా కబ్జా చేస్తారని ఆరోపించారు. అభివృద్ధి ఇదే విదంగా కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను అవగాహన పరచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశాల్లో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు బోనగిరి దేవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, సాధినేని జనార్దన్ రావు, మధుసూదన్ రెడ్డి, సుంకరి మల్లేశ్ గౌడ్, మామిడి పద్మ, కంచనపల్లి రవీందర్ రావు, కొండూరు సత్యనారాయణ పాల్గొన్నారు.



నల్లగొండ లక్ష్మి గార్డెన్స్‌లో సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

## మాదిగల మద్దతు బీఆర్ఎస్‌కే

- టీఎస్ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నరేందర్
- నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్

నల్లగొండ, నవంబర్ 18: ఈ ఎన్నికల్లో మాదిగల మద్దతు బీఆర్ఎస్‌కేనని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డికి మాదిగలు ఓటు వేసి గెలిపించాలని సూచించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాదిగల ద్రోహి అని అలాంటి వ్యక్తిని ఓడించాలన్నారు. నిత్యం నల్లగొండలో ఉండి అభివృద్ధికి పాటు పడే నాయకుడైన కంచర్ల భూపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎస్సీల వర్గీకరణకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. బీజేపీ మాదిగలకు ప్రధాన శత్రువుగా అభివర్ణించారు. నల్లగొండలో కంచర్ల భూపాల్ రెడ్డి ఈ ఒక్క టర్మ్‌లోనే అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించాడని మరోసారి గెలిస్తే నల్లగొండ రూపు రేఖలే మారనున్నట్లు తెలిపారు. మాదిగలంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లెంల యాదయ్య, బొస్క శ్రీను, బరిగెల యాదయ్య, పెరిక వెంకటేశ్వర్లు, లింగయ్య, మాడుగుల రమేశ్, జానయ్య, కొమ్ము సుదర్శన్, నరేందర్, కొత్తపల్లి పిచ్చయ్య పాల్గొన్నారు.

## రెండో దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్




మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, పక్కన కేంద్ర ఎన్నికల పరిశీలకుడు అవినాశ్ చంపావత్

నీలగిరి/ రామగిరి,నవంబర్ 18: నల్లగొండ నియోజకవర్గంలో రెండో దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ కేంద్రాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. జిల్లా ఎన్నికల పరిశీలకుడు అవినాశ్‌చంపావత్, పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల సమక్షంలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు నల్లగొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రవి కేటాయింపు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ తరువాత 31 మంది అభ్యర్థులు బరిలో నిలవడంతో ఒక బ్యాలెట్ యూనిట్‌కు అదనంగా బ్యాలెట్ యూనిట్ అవసరమవడంతో శుక్రవారం సాయంత్రం ర్యాండమైజేషన్ నిర్వహించి అదనపు బ్యాలెట్ యూనిట్లు 355 బ్యాలెట్ యూనిట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. శనివారం ర్యాండమైజేషన్ నిర్వహించి 710 బ్యాలెట్ యూనిట్లు, 355 కంట్రోల్ యూనిట్లు, 397 వీవీ ప్యాట్‌లు సాఫ్ట్‌వేర్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. పోస్టల్ బ్యాలెట్లు, ఈవీఎం బ్యాలెట్ పేపర్‌లను అభ్యర్థులు స్వయంగా పరిశీలించి చెక్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు కేంద్ర వ్యయ పరిశీలకులు ఈనెల 19,23, 29 తేదీల్లో నిర్వహించే సమావేశాలకు హాజరుకావాలని, ఖర్చులు పరిశీలన నిర్వహిస్తారని తెలిపారు. రిటర్నింగ్ అధికారి రవి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 490 మంది ఓటర్లు హోం ఓటింగ్ కోసం దరఖాస్తులు ఆమోదించినట్లు, నవంబర్ 20, 21 తేదీల్లో వీరికి పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హోంఓటింగ్‌కు రూట్ వారీగా టీమ్‌లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

### కౌంటింగ్‌కు సిబ్బంది సిద్ధంగా ఉండాలి : కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, కౌంటింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఎన్నికల కౌంటింగ్‌పై ఉదయం, మధ్యాహ్నం రెండో విడుతల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాలైన నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు డిసెంబర్ 3న మిర్యాలగూడ రోడ్డులోని తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి పరిధిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఎన్నికల కౌంటింగ్ మాన్యువల్‌పై పూర్తి అవగాహన కల్పించుకుని పకడ్బందీగా పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. కౌంటింగ్ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని, సిబ్బంది కౌంటింగ్ కేంద్రంలో ఉదయం 6 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు.

మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాలని, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించిన 30 నిమిషాలకు ఈవీఎంలను లెక్కించాలన్నారు. ఈవీఎంల లెక్కింపు అనంతరం రిటర్నింగ్ అధికారి డ్రా ద్వారా ఎంపిక చేసిన ఐదు పోలింగ్ కేంద్రాల వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్‌లలో తుది నిర్ణయం ఆర్ఓలదే నన్నారు. ఈ శిక్షణా తరగతులలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారులు రాజ్‌కుమార్, వెంకయ్య, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేశ్ పాల్గొన్నారు.



మాజీ రిజిస్ట్రార్ కృష్ణారావును సన్మానిస్తున్న వీసీ, అధికారులు

## మాజీ రిజిస్ట్రార్ కృష్ణారావుకు సన్మానం

రామగిరి, నవంబర్ 18 : నల్లగొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేసి గత నెలలో పదవి వీరమణ చేసిన ప్రొఫెసర్ కృష్ణారావును శనివారం ఎంజీయూలో సన్మానించారు. వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణారావు ఎంజీయూకు చేసిన సేవలను కొనియడారు. కార్యక్రమంలో ఎంజీ యూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్, ఓఎస్డీ అల్వాల రవి, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆకుల రవి, అంజిరెడ్డి, ప్రశాంతి పాల్గొన్నారు.

## ఎంజీయూ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఖ్యాతి చాటాలి

- ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్‌రెడ్డి



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 18: ఎంజీయూ వాలీబాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు త్వరలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి మన ఖ్యాతి చాటాలని ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఎంజీయూలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్(ఐసీటీ) వాలీబాల్ పోటీలు, వర్సిటీ జట్ల ఎంపిక శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాతో పాటు ఎంజీయూ క్రీడాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంజీయూ జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఆర్.మురళి, పీడీలు పాల్గొన్నారు.

### పురుషుల విభాగంలో..

– ఎం.సాయితేజ, ఆర్.అఖిల్ కుమార్. జి.అరుణ్‌నాయక్– ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాల– భువనగిరి, ఎం..శ్రీకాంత్, బి.సాయికు మార్– డాక్టర్ ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ – చౌటుప్పల్, పి.రాకేశ్, ఎన్.గణేశ్, సీహెచ్.గోవర్ధన్ –ఎన్‌జీ కళాశాల నల్లగొండ, వికాస్– కేఆర్ఆర్ ప్రభుత్వ డీసీ – కోదాడ, డీ.వీ.గోపి కల్యాణ్– జోనా ఫిజికల్ ఎడ్యుకేషన్ అయిటిపాముల, కె.ప్రసాద్‌రెడ్డి – ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట

### మహిళల జట్టు

కె.సుప్రియ, సి.గంగుబాయి, లత– డాక్టర్ ఎంఎంఆర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల– చౌటుప్పల్, జి.గంగోత్రి , సంజన– టీఎస్ డబ్ల్యూఆర్ఏఎఫ్‌పీడీసీడబ్ల్యూ– భువనగిరి, ఎన్..మౌనిక, లక్ష్మి– టీటీడబ్ల్యూఆర్‌డీసీ– దేవరకొండ, రేష్మ, గోపిక – టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ– సూర్యాపేట, కె.లావణ్య – గోపాల కృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్– హాలియా, రేష్మ– టీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ– నల్లగొండ.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి : డీసీపీ

బొమ్మలరామారం, నవంబర్ 18 : నవంబర్ 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని డీసీపీ రాజేశ్‌చంద్ర పోలీస్ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని మల్యాల, పీజీతండా, తిమ్మాపూరంలో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆయన వెంట భువనగిరి ఏసీపీ ఎస్.వెంకట్‌రెడ్డి ఉన్నారు.